


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం 12 జూలై 2025    7 పేజీలు



## విరివిగా పంట రుణాలు

# పంపిణీ చేయాలి

### - జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**
రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు అంకిత భావంతో కృషి చేస్తూ, తద్వారా ఆయా వర్గాల అభ్యున్నతికి బ్యాంకర్లు దోహదపడాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. జిల్లాకు వ్యవసాయమే ప్రధాన ఆధారంగా ఉన్నందున పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ త్రైమాసిక సమావేశం జరిగింది. ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి, ప్రస్తుత వానాకాలం పంటలకు గాను రైతాంగానికి అందించాల్సిన పంట రుణాలు తదితర అంశాలపై ఆయా బ్యాంకుల వారీగా కలెక్టర్ సమీక్షించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రుణ ప్రణాళికను విడుదల చేశారు. వ్యవసాయ, అనుబంధ, వ్యవసాయేతర, ఇతర అన్ని రంగాలకు కలిపి రూ. 17990.59 కోట్ల రుణాలు అందించాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇందులో ప్రాధాన్యత రంగాలకు (మిగతా 2లో)



## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు

# నిలువెత్తు రూపం బోనాలు

### - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**
వినాయక్ నగర్ లక్ష్మి సిల్క్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాలక్ష్మి అమ్మ వారి బోనాల పండుగ ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా సమాజంలో సౌభాగ్యం, శాంతి, సమృద్ధిని కలగజేయాలనే భావనతో గ్రామదేవతకు బోనాలు చెల్లించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆశడమాసంలో ప్రజలందరు భక్తి శ్రద్ధలతో బోనం చేసి అమ్మవారిని కోలిస్తే స్వయంగా అమ్మవారే తమ ఇంటికి వస్తుందని భక్తులందరు నమ్మకంగా భావిస్తారని అన్నారు. అమ్మ దయతో సకాలంలో వర్షాలు (మిగతా 2లో)





# మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం

### - రాష్ట్ర వ్యవసాయసలహాదారులు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



**సూర్య - బాన్సువాడ రూరల్**
మానవ మనుగడకు మొక్కలే జీవనాధారమని, ప్రతిఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని రాష్ట్ర వ్యవసాయ సలహా దారులు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. వనమహోత్సవంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ, అడవులు అంతరించి పోవడంతో వాతావరణంలో పెను మార్పులు చోటు చేసుకుం టాయన్నారు. పర్యావరణం సమతుల్యంగా ఉండాలంటే 33శాతం చెట్లు ఉండాలని, తానుఈకళాశాలలోనే విద్యనభ్యసించానని, కాలేజీకి ఎంతో (మిగతా 2లో)

## వనమహోత్సవానికి

# ఉత్సాహం కరువు

### - షెడ్యూలు విడుదల చేయని అధికారులు

**సూర్య వేల్పూర్**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వన మహోత్సవ కార్యక్రమానికి వేల్పూర్ మండలంలోని ఉత్సాహం కరువైంది. రాష్ట్రంలోని గత నాలుగు రోజుల క్రితమే వన మహోత్సవ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభించిన ఇట్టి కార్యక్రమానికి వేల్పూర్ మండలంలో ఉత్సాహం కరువైంది. గ్రామాల్లోని నర్సరీల ద్వారా మొక్కలను ఏర్పాటు చేసి అట్టి మొక్కలను గ్రామంలోని అంతర్గత రోడ్లకు లేదా వ్యవసాయ క్షేత్రంలోనూ గీత కార్మికులకు మొక్కలను అందజేసి ఉపాధి కూలీల ద్వారా నాటే కార్యక్రమం చేయవలసి ఉంటుంది. కానీ ఇప్పటివరకు ఏ గ్రామంలో ఎన్నెన్ని మొక్కలు నాటాలో (మిగతా 2లో)



# సంప్రదాయబద్ధంగా ఉర్సు ఉత్సవాలు



**సూర్య బోధన్**
బోధన్‌లో ఉన్న ప్రముఖ ఆధ్యాత్మిక స్థలం హజ్రత్ సయ్యద్ షా జలాల్ బుఖారి రహ్మతుల్లాహి అల్కైహీ వారి వార్షిక ఉరుసు మహోత్సవం ఏర్పాట్లు ఈ సంవత్సరం కూడా సంప్రదాయ భక్తి, ఉత్సాహంతో కొనసాగుతున్నాయి. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా ప్రత్యేక ఉత్సవ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి దర్గాకు చెందిన ముతవల్లి, సజ్జాదానశీన్ హజ్రత్ అహ్మద్ అబ్దుల్ ముక్తదిర్ సాహెబ్ నేతృత్వం వహిస్తున్నారు. ఉరుసు సమారంభం విజయవంతంగా జరిగేందుకు వివిధ బాధ్యతలను కమిటీ (మిగతా 2లో)

# విరివిగా పంట రుణాలు పంపిణీ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

రూ. 13928.92 కోట్ల రుణ సదుపాయం కల్పించాలని వార్షిక ప్రణాళికలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పూర్తి స్థాయిలో పంట రుణాల లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలని, రుణ పంపిణీ లక్ష్యాన్ని అధిగమించాలని అన్నారు. ఆయా రంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా, మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయని అన్నారు. క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ, వంద శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు వీలుగా అందుబాటులో ఉన్న రుణ వసతి గురించి వారికి అవగాహన కల్పిస్తూ, ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులకు విద్యా రుణాలను అందించేందుకు చొరవ చూపాలన్నారు. అదేవిధంగా వివిధ వర్గాల అభ్యున్నతి, ఆర్థిక ప్రగతి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాల కింద బ్యాంకర్లు తోడ్పాటును అందించాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలను సమర్థవంతంగా అందించాలని అన్నారు. వీధి వ్యాపారాలు నిర్వహించే వారికి సూక్ష్మ రుణాలను త్వరితగతిన మంజూరు చేయాలని, తద్వారా వారు వ్యాపార లావాదేవీలు నిర్వహించుకునేందుకు ఆర్థిక తోడ్పాటును అందించినట్లు అవుతుందన్నారు. ఇందిరా మహిళా శక్తి సంఘాలలో అర్హులైన సంవత్సరాలు పైబడిన వారికి కూడా బ్యాంకు ఖాతాలు తెరిచి, అవసరమైన వారికి రుణాలు అందించాలని సూచించారు. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది దివ్యాంగులు సభ్యులుగా ఉన్న సంఘాలకు కూడా బ్యాంకులలో ఖాతాలు తెరిచేందుకు అనుమతించాలని అన్నారు. వ్యవసాయ శాఖతో పాటు ఇతర పశు సంవర్ధక, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర శాఖలతో సమన్వయము చేసుకుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలని హితవు పలికారు. రుణాలు తీసుకున్న వారు యూనిట్లు స్థాపించారా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని, సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దని సూచించారు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత యువతకు స్వయం ఉపాధి కోర్సుల్లో అందిస్తున్న శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి యూనిట్ల స్థాపన కోసం రుణాలు అందించేందుకు చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్బీఐ ఎల్.డీ.ఓ రాములు, డీఆర్డీఓ సాయాగౌడ్, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ అశోక్ చవాన్, నాబార్డు ఏజీఎం ప్రవీణ్ కుమార్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

# వనమహోత్సవానికి ఉత్సాహం కరువు

(మొదటి పేజీ తరువాయి)

ఇంతవరకు షెడ్యూలు ప్రకటించ లేదు. ఇట్టి వన మహోత్సవ కార్యక్రమానికి గ్రామాల్లోని స్థలాలను ఎంపిక చేసి ప్రకృతి పచ్చదనానికి ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇందులో ఫారెస్ట్ మండల పరిషత్తు, ఉపాధి హామీ అధికారుల ప్రమేయం ఉండి గ్రామపంచాయతీలతో సమన్వయంతో ముందుకు వెళ్లి చేయాల్సిన అవసరం ఉంది. కానీ గ్రామాల్లోని ఇప్పటివరకు మన మహోత్సవ కార్యక్రమం ఊసే ఎత్తడం లేదు. కొన్ని గ్రామాల్లో నామమాత్రంగా మొక్కలు నాటి వనమహో త్సవాన్ని తూతు మంత్రంగా నిర్వహించారు. ముఖ్యంగా మండలంలోని ఏపీవో ప్రతి గ్రామపంచాయతీ సందర్శించి ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచనలు ఇస్తూ మొక్కలు నాటే విధానాన్ని కొలతలను అందిస్తూ మొక్కలను కాపాడే విధంగా విధివిధానాలను చెప్పవలసి ఉంటుంది. కానీ ఇప్పటివరకు ఏపీవో గ్రామాలను సందర్శించిన దాఖలాలు లేవని ఆరోపణలు చేస్తున్నారు. ఒకపక్క ప్రభుత్వం ఇట్టి మన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికిని మండలంలోని అధికారులు దీనిపై ఉదాసీనంగా వ్యవహరించడం జవాబుదారుతనానికి మచ్చగా మిగిలింది. గ్రామాల్లోని వన మహోత్సవ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శులు ఇంటింటి మొక్కలను సరఫరా చేయాల్సిన అవసరం ఉన్నప్పటికిని కొన్ని గ్రామాల్లో మాత్రమే పంపిణీ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ముఖ్యంగా ఈ సంవత్సరం చింత గుల్ ఉమెరా, అల్లో నేరేడు, కొబ్బరి మునగ డ్రాగన్ ఫుడ్ నిమ్మ మొక్కలను నాటడానికి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. ప్రస్తుతం మండలంలోని గ్రామాల్లోని పైన తెలిపిన మొక్కలు అనుకున్నంత స్థాయిలో లేకపోవడం వల్ల వన మహోత్సవ కార్యక్ర మానికి వనం లేని మహోత్సవం జరుగుతుందని ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలోని ఈ సంవత్సరం 18.3 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది 14 342 నర్సరీల్లో మొక్కల్ని ఎక్కడికక్కడ నాటాలని కార్యాచరణ సిద్ధం చేసినప్పటికిని మరి మన మండలంలో సరిపోయేంతగా మొక్కలు ఉన్నాయన్న విషయం ఇంతవరకు తెలియ రాలేదు. నర్సరీలో మాత్రం 20 కోట్ల మొక్కలు ఉన్నట్లుగా అటవీశాఖ అధికారులు వెల్లడించారు. కొన్ని గ్రామంలోని నర్సరీలో కావలసిన మొక్కలు పదుల సంఖ్యలో మాత్రమే ఉన్నాయి. మన వేల్పూర్ మండలంలో నర్సరీలోని ప్రభుత్వ నిర్దేశించిన మొక్కలు ఉన్నాయనేది అనుమానంగానే ఉంది. మన మండలంలోని పదవ తారీఖున అనంతరం వనమోత్స కార్యక్ర మాన్ని ప్రారంభించడానికి ప్రణాళికల రూపొం దించినట్లు అధికారులు తెలిపారు. మరి ఏ గ్రామంలో ఏఏ మొక్కలు నాటాలన్నది ఏపీవో ప్రతి గ్రామానికి షెడ్యూలు సమర్పించాల్సి ఉంటుంది .కానీ ఇంతవరకు ఆ ప్రయత్నమే జరగలేదు. రెండవ శనివారం ఆదివారం రావడంతో వనమోత్స కార్యక్రమం రాష్ట్రస్థాయిలో ప్రారంభించి ఏడు రోజులు పూర్తవుతుంది. కానీ మన మండలంలో ఈ తాత్సర్యం ఎందుకనేది అర్థం కావడం లేదు. ఉపాధి హామీ అధికారి ఇట్టి వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన బాధ్యత ఉన్నప్పటికిని నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం చేస్తున్నట్లుగా అనుమానాలు ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. సూర్య పత్రిక విలేఖరి పలు గ్రామాల్లోని ఫీల్డ్ అసిస్టెంట్లకు చరవాణి ద్వారా వివరాలు కోరగా మాకింక ఎలాంటి సమాచారం లేదని ఇవ్వటం విస్మయానికి గురిచేస్తుంది. ఇదే విషయంపై సూర్య పత్రిక విలేఖరి మండల అభివృద్ధి అధికారిని కోరగా గ్రామాల్లో మొక్కలు నాటే విధి విధానాలు ఏపీవో వద్ద ఉంటాయని తెలిపారు. అలాగే వర్షాభావ పరిస్థితులు దృష్ట్యా మరో రెండు మూడు రోజుల్లో మనం కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలియజేశారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేయాలి

**- సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర.**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, కామారెడ్డి జిల్లాలోని సదాశివనగర్ మండల పోలీస్ స్టేషన్ మరియు సర్కిల్ ఆఫీస్ను శుక్రవారం రోజున ఆకస్మిక%శీ%గా సందర్శించి స్టేషన్ రికార్డ్స్ ను, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, మెన్ రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను స్టేషన్ పరిసరాలను పార్కింగ్ ప్రదేశాలు పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లోని పరిసరాలు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే డయల్ - 100 కాల్స్ కు వెంటనే స్పందించాలని మరియు పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా




చూడాలని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర సదాశివనగర్ ఎస్సై కి సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రాపర్ గా బ్లూ కోల్ట్, పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను తగ్గించాలి అన్నారు. సిబ్బంది వారికి కేటాయించిన గ్రామాలకు సంబంధించి పూర్తి సమాచారం సేకరించాలి అదేవిధముగా తరచూ గ్రామాలను సందర్శించి సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాల పై, మూఢ నమ్మకాలు, బాల్య వివాహాల పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని ఎస్పి సూచించారు. ఈ కార్యక్రమంలో సదశివనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, సదశివనగర్ ఎస్ హెచ్ ఓ పుష్పరాజ్ పోలీసు సిబ్బంది తదితరులు %ప్ర%పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు రూపం బోనాలు

(మొదటి పేజీ తరువాయి)

కురిసి రైతన్నలు అధిక పంటలు పండించాలని పిల్లజల్లా, గొడ్డు గోదా అన్నింటిని కాపాడాలని అమ్మవారిని పూజించడం జరుగుతుందని అన్నారు. నగర ప్రజలందరు అష్టఐశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ అమ్మవారి ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలియజేసారు. మహాలక్ష్మీనగర్ వాసులు ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా పండుగను నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు ఊరేగింపులో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని, డప్పుల శబ్దంతో, పాటలతో, కోలాటాలతో ప్రదర్శనలు ఇస్తూ సంబరాలను మరింత భక్తిమయంగా, శోభాయమానంగా మార్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ కార్పొరేటర్ పంచారెడ్డి లావణ్య %డ% లింగం, లక్ష్మి సిల్క్స్ షాపింగ్ మాల్ అధినేత శీతల్ గారు మరియు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మినారాయణ,పార్ని రాజు, అల్లాడి రాజు, భోగ గంగాధర్, ఆనంద్,శివునూరి భాస్కర్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయబద్ధంగా ఉర్సు ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

సభ్యులకు అప్పగించారు. కమిటీ తలపట్టిగా మీర్ ఇలియాస్ అలీ, అధ్యక్షుడిగా ఖ్వాజా షరీఫుద్దీన్, ముత్తవల్లిగా యూనుస్పటేల్ ఎంపికయ్యారు. ఖాదిమ్ కమిటీలో ముకర్రమ్ అహ్మద్, వైస్ ప్రెసిడెంట్ మిర్జా ఖుర్రం బేగ్, సనా పటేల్, షేక్ కలీం రజా, మహ్మద్ సుఫియాన్, ఖ్వాజా ఎన్ఆర్ఐ ఉన్నారు. ఇతర ముఖ్యమైన సహాయకులుగా ఇమ్రాన్ హుస్సేన్, షేక్ రహీం, షహ్బాజ్ హుస్సేన్, జిక్ర్ హుస్సేన్, అతా ఉల్లా, ముష్తాక్ అహ్మద్, అబ్దుల్ బారి ఉన్నారు. చీఫ్ వాలంటీర్ బాధ్యతను ఇమ్తియాజ్ బేకరీకి అప్పగించారు. కమిటీ సభ్యుల జాబితాలో షేక్ కలీం ప్లంబర్, మొహ్సిన్, వసీం, సయ్యద్ షఫీ, సయ్యద్ ఖమర్, ఇమ్తియాజ్ తీర్ గల్లీ, షేక్ అద్నాన్ (సీసీటీవీ), మొబీన్ ఖాన్ పేర్లు ఉన్నాయి. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ హజ్రత్ అహ్మద్ అబ్దుల్ ముక్తదిర్ సాహెబ్ ఉరుసు ఈ సంవత్సరం కూడా అత్యంత భక్తి శ్రద్ధలతో, ఘనతతో జరుపబడుతుందని చెప్పారు. ప్రజలందరూ ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో పాల్గొని ధర్మఫలాన్ని పొందాలని పిలుపునిచ్చారు.

# మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం .

(మొదటి పేజీ తరువాయి)

ఘన చరిత్ర ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి. ఎఫ్ డి ఓ సునీత, ఎఫ్ఆర్ఓ హబీబ్, నోడల్ అధికారి సలీం, ఎజాజ్, దాసరి శ్రీను, అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాల ప్రహరీ గోడ నిర్మించండి

**- ఎల్లారెడ్డి ఎమ్మెల్యేకు విన్నపం**

**సూర్య రాజంపేట**

సదాశివ నగర్ మండల్ భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రహరీ గోడ శితి శిథిలా వ్యవస్థతో గోడ కూలిపోవడం జరిగింది ఎన్నిసార్లు ఉన్నతాధికారులకు చెప్పిన స్పందించకపోవడంతో పాటు గ్రామస్తులు వివిధ సంఘాలు దృష్టికి తీసుకువెళ్లిన ఈ సమస్య సమస్యగానే ఉంటుందని విద్యార్థులు వాపోతున్నారు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ స్పందించి భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ చుట్టూ ఉన్న ప్రహరీ గోడ నిర్మించాలని భూంపల్లి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఆయన స్థానికంగా స్పందించి చేద్దామని చెప్పడం జరిగింది. ఈ ప్రహరీ గోడ లేకపోవడంతో. అసామిక కార్య కలాపాలకు అడ్డగా మారిన భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాల ఆవరణలో వివిధ వ్యర్థాలు కనిపించడం గమనార్హం వెంటనే. అందరూ గుర్తు తెలియని వ్యక్తులు నల్ల ట్యాబ్ లను విరగొట్టడం కాకుండా అక్కడ అక్రమ కార్య పాలు చేస్తున్నారని విద్యార్థులు ఉపాధ్యాయులు వాపోతున్నారు. వెంటనే ప్రహరీ గోడ నిర్మించాలని విద్యార్థులు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌ను వేడుకుంటున్నారు.




# 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

**-ఎంపీటీసీ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడిల కుమార్ గౌడ్**

**సూర్య ఇందూర్**

బిసి లకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోటగిరి శ్రీనివాస్ గారి అధ్యక్ష తన ఎంపీటీసీ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడిల కుమార్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, సర్పంచుల సంఘం జేవీసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య, రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నిజామాబాద్. ప్రెస్ క్లబ్ లో బిసిపిఎఫ్, బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు చెప్పిన కామారెడ్డి డిక్లరేషన్, స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం బీసీలకు రిజర్వేషన్ చట్టబద్ధత కల్పిస్తామని నమ్మపలికి బీసీ ల ఓట్ల ద్వారా గద్దెనెక్కి కాలయాపన చేస్తూ పార్టీ పరంగా ఏస్తమని చెప్పడం బీసీ లను మోసం చేయడమే అన్నారు. 10వ తేదీన నా. హైదరాబాద్ లో జరిగే



క్యాబినెట్ సమావేశంలో 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీ సామాజిక వర్గానికి మొత్తం జనాభా సర్వే నిర్వహించాలని, 33 శాతం రిజర్వేషన్లలో బీసీ మహిళలకు అవకాశం ఇవ్వాలన్నారు. ఇచ్చిన మాట తప్పి.. ఎన్నికలను జి.ఓ ల ద్వారా నిర్వహించాలని చూస్తే బిసి వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ లలో కూడా 42శాతం బీసీలకు ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీలకు అతీతంగా రాష్ట్రంలోని బిసి సామాజిక ప్రజా ప్రతినిధులతో పాటు ప్రజలను భాగస్వామ్యం చేసి ఈనెల 15 న ఇందిరా పార్క్ దగ్గర 10 వేల బీసీ బిడ్డలతో బిసి ల మహా ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహా ధర్నా కు బిసి ల నుండి అన్ని సంఘాలు, ప్రజలు, వార్డ్ మెంబర్ నుండి ఎమ్మెల్యే, ఎంపీ ల వరకు రాజకయపార్టీల కతీతంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తో పాటు, రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల నుండి పెద్దయెత్తున పాల్గొని మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే మరో సకల జనుల సమ్మె తరహాలో మరో ఉద్యమం చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం హైదరాబాద్ లో ఈ నెల 15న ఇందిరా పార్కు వద్ద జరిగే బీసీల మహా ధర్నా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గడీల కుమార్ గౌడ్, ప్రణీల్ చందర్, సుర్వి యాద దేవిరవిందర్ సుప్పు ప్రకాష్, తమ్మన్నగారి సంగన్న సిద్దగోని శ్రీనివాస్ వల్లూరి వీరేష్, నవీన్, సాగర్, రాజేష్, మేకల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# శరీరం మనస్సు సిద్ధంగా ఉన్నప్పుడే తల్లి కావడానికి సరైన సమయం

**- డాక్టర్ రోహిత్**

**సూర్య నిజాంసాగర్**

శరీరం మనస్సు సిద్ధంగా ఉన్నప్పుడే తల్లి కావడానికి సరైన సమయమని నిజాంసాగర్ ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రోహిత్ అన్నారు. శుక్రవారం నిజాంసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని సిబ్బందితో కలిసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రోహిత్ మాట్లాడుతూ జూలై 11 నుండి 18 వరకు ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించబడుతుందన్నారు. ఈ నేపథ్యంలో జూలై 11 నుండి 18వ తేదీ వరకు అన్ని



ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు ఈ సంవత్సరం నినాదం శరీరం మరియు మనస్సు సిద్ధంగా ఉన్నప్పుడే తల్లి కావడానికి సరైన సమయం అన్నారు ఈ సందేశం ద్వారా మనం శారీరకంగా, మానసికంగా సిద్ధంగా ఉన్నప్పుడే గర్భధారణ నిర్ణయం తీసుకోవాలని ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు.ప్రభుత్వం నుండి ఉచితంగా లభించే తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు కాపర్ టీ, మౌఖిక గర్భ నిరోధక మాత్రలు, ఇంజక్షన్ ద్వారా గర్భ నిరోధక పద్ధతి, కండోమ్ లు ఈ పద్ధతులు సురక్షితమైనవి తాత్కాలికమైనవి అన్నారు. తిరిగి పునఃప్రాప్తి అయ్యేలా ఉండే విధమైనవి పూర్తి గోప్యతతో, పరిపూర్ణ సలహాలతో అందించబడుతాయి అన్నారు.అవసరమున్న వివాహిత జంటలు తమకు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా ప్రభుత్వ దవాఖానను సంప్రదించి తగిన పద్ధతిని ఎంపిక చేసుకోవచ్చు అన్నారు. సంపూర్ణ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, కుటుంబ నియంత్రణ అనేది ప్రతి కుటుంబానికి ఒక మంచి భవిష్యత్తు వైపు తీసుకువెళ్ళే మార్గం అన్నారు.

# అధిక జనాభా అనర్థాలకు మూలం

**సూర్య రెంజల్**




అధిక జనాభాతో అనర్థాలకు మూలం అవుతుందని, చిన్న కుటుంబం- చింతలేని కుటుంబంగా ఉండాలని ఆరోగ్య విస్తీర్ణ అధికారులు శ్రావణ్ కుమార్, రవీందర్ లు సూచించారు. శుక్రవారం రెంజల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చిన్న కుటుంబం చింతలేని కుటుంబంగా ఉండాలని, అధిక జనాభాతో అనర్థాలకు దారితీస్తుందని అన్నారు. మేము ఇద్దరం మాకు ఇద్దరే అనే నినాదంతో వెళ్లాలని, బాల్య వివాహాలను అరికట్టాలని అన్నారు.జనాభా నియంత్రణ కొరకు శాశ్వత పద్ధతులు ఆడవారికి ట్యూబెక్టమి, మగవారికి వేసెక్టమీ శస్త్ర చికిత్స లు కలవు అలాగే తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు మగ వారి కొరకు నిరోధ సాధనము ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ సవిత, ఫార్మసీ ఆఫీసర్ మొయిజ్ ఖాన్, ఆరోగ్య కార్యకర్తలు శివకుమార్, విజయ , రాజ్య లక్ష్మీ ,ఆయుష్ యోగా స్వరూప , స్వరూప మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో 25 శాతం రిజర్వేషన్ల కృషి చేస్తా

**- రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి**

**22 సూర్య - బాన్సువాడ.**



స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ సభ్యులకు 25 శాతం సీట్లు కేటాయించే విధంగా కృషి చేస్తానని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి అన్నారు. పట్టణంలోని శ్రీనివాస గార్డెన్ లో జిల్లా స్థాయి యూత్ కాంగ్రెస్ కార్యకర్తల సమీక్షా సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను గ్రామీణ స్థాయిలో ప్రతి ఇంటికి చేరే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం18 నెలల్లో 50 వేల ఉద్యోగా లు ఇచ్చిందని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రూపు రాజకీయాలు పక్కనపెట్టి అందరూ కలిసిమెలిసి పనిచేయాలని సూచించారు.మాజీ డిసిసి బి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ,స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు ఏకగ్రీవం అయ్యేవిధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, జిల్లా ఇన్చార్జ్ అమృత, కాసుల రోహిత్, పీసీసి డెలిగేట్ రాజిరెడ్డి, మన్సుర్, శ్రీనివాస్, సర్దార్, దుర్గం శ్యామల, అలిబిన్, సురేష్ బాబా,ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కంటివైద్య శిబిరం

**సూర్య పిట్లం**

పిట్లం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు ఆప్తాల్మిక్ ఆఫీసర్ హరికిషన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశ్మామన్నారు. తీవ్ర దృష్టి సమస్యలు ఉన్నవారికి అద్దాలు వాడాలని. పౌష్టికాహారం తీసుకోవాలని మోతె బిందు సమస్యలున్న వారు శస్త్ర చికిత్స చేసుకోవాలని తదితర సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# సాంప్రదాయ పండుగలను విద్యార్థులకు తెలియజేయాలి

**సూర్య- బిక్కనూర్**



తెలంగాణ రాష్ట్ర సంప్రదాయ పండుగలను,ఆచారాలను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయాలని, మండల కేంద్రంలోని సిద్ధార్థ విద్యాలయ కరెస్పాండంట్ బండి సుధాకర్ చెప్పారు. శుక్రవారం ఆషాడ మాస బోనాల ఉత్సవాలలో భాగంగా పాఠశాలలో బోనాల ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు అమ్మ వారి వేషధారణ, పోతరాజుల వేషధారణతో బోనాలను డప్పు చప్పుళ్లతో, పట్టణ పుర వీధుల గుండా మల్లన్న ఆలయ ఆవరణలో ఉన్న మహంకాళి అమ్మ అమ్మవారికి బోనాలను సమర్పించారు. సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని విద్యార్థులు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల వేషధారణ పట్టణవాసులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లింగాల శ్రీకాంత్ గౌడ్, ఉపాధ్యాయులు లింగాల మోహన్ గౌడ్, బుచ్చగారి రవి, ముందాం బాబు,కల్పన,వాసంతి,శైలజ, స్వర్ణలత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

# పేరుకే పాత తాలుక కేంద్రం దోమకొండ

**-హైదరాబాద్ కు బస్ సౌకర్యం కోసం కృషి చేయాలని కోరుతున్న మండల ప్రజలు,వ్యాపార వేత్తలు**


**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రం బస్టాండ్ నుంచి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కు బస్సు సౌకర్యం లేక మండల ప్రజలు అవస్థలు పడుతున్నారు.గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు మేడ్చల్ డిపో నుంచి దోమకొండ , బీబీపేట్ నుంచి హైదరాబాద్ వరకు బస్సు సౌకర్యం ఉండేదని, ఎందుకు బంద్ అయిందో అయోమయ స్థితి లో ప్రజలున్నారు.ప్రభుత్వాలు మారినా ప్రజలకు రవాణా సౌకర్యాలు కల్పించకపోవడంతో మండల ప్రజలు నాయకులు స్వార్థ ప్రయోజనాలకే పరిమితమయ్యారని ఆరోపిస్తున్నారు.గతంలో వేములవాడ కు సిరిసిల్ల డిపో నుంచి బస్ సౌకర్యం ఉండడం వల్ల ప్రజలకు మంచి సౌకర్యం ఉండేది.అన్ని స్వార్థ పార్టీల రాజకీయ నాయకత్వ లోపం వల్ల బస్ సౌకర్యం లేకుండా పోయిందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా మండల రాజకీయ నాయకులు ఆలోచించి దోమకొండ నుంచి హైదరాబాద్ కు బస్ సౌకర్యం కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# లబ్ధిదారులకు మంజూరైన ఇండ్ల పత్రాల అందజేత

**సూర్య రెంజల్**



కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టుకునే, లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేసినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మొబిన్ ఖాన్ తెలిపారు. మండలంలోని నీలా లోని లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసినటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పట్టాలను అందజేశారు. నిరుపేదల సొంతింటి కళా నిర్మాణం ఇందిరమ్మ ఇండ్లతో సాధ్యమవు తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని నమ్మకంతో ప్రజలు ప్రభుత్వాన్ని గెలిపించారన్నారు. గత ఉమ్మడి రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టుకునేందుకు నిధులు మంజూరు చేసిందని నిరుపేదలైన టువంటి లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గంగా కృష్ణ, మాజీ సర్పంచులు జావిద్, గయా సొద్దీన్, గ్రామ అధ్యక్షులు సాయిలు, గంగా కిషన్, అలీమ్, లబ్ధిదారులు, మహిళలు ఉన్నారు.

# రాజంపేట కానిస్టేబుల్ కు కాంస్య పతకం

**సూర్య రాజంపేట**



కరీంనగర్లో జూలై 7, 8 తేదీల్లో జరిగిన 2వ జోనల్ పోలీస్ డ్యూటీ మీట్లో రాజంపేట పోలీస్ స్టేషన్కు చెందిన కానిస్టేబుల్ చిరంజీవి కాంస్య పతకం సాధించారు. చిరంజీవి 'కంప్యూటర్ అవగాహన' విభాగంలో తన నైపుణ్యాన్ని ప్రదర్శించి ఈ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ మేరకు SP రాజేశ్ చంద్ర శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన్ను అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ఇదే స్ఫూర్తితో రాణించాలని ఆకాంక్షించారు.

# నగర శివారులో రూ. 20లక్షల నిషేధిత అల్ప్ర జోలం పట్టివేత

**- నగర శివారులో ఘటన - ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అదుపులో ఇద్దరు**

**సూర్య-మాక్లూర్**

నిజామాబాద్ నగర శివారులోని కాలూర్ కల్లు బట్టిలో నిషేధిత అల్ప్ర జోలం మత్తు పదార్థాన్ని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అదికారులు విశ్వసనీయాసమాచారంతో పట్టుకున్నారు. మాక్లూర్ మండలం లోని ఒక గ్రామానికి చెందిన కల్లు ముస్తేదారుకు కాలూర్ లో కల్లు డిపో కుత్రిమ మత్తు పదార్తాలతో తయారు చేస్తున్నారు. ఈత,తాటి, చెట్ల నుంచి కల్లు చేకరణ లేకుండానే మత్తు పదార్థాలను వినియోగించి కల్లు తయారు చేసేందుకు రా మెటీరియల్ తెప్పించారన్న విశ్వాసనీయ సమాచారంతోఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం దాడి చేసింది. డిపో నిర్వహకుడు తో పాటు సరఫరాదారున్ని పట్టు కున్నారు. వారి వద్ద నుంచి రెండు కిలోల డ్రాగ్ అల్ప్ర జోలం పట్టు కున్నట్లు





తెలిసింది. దాని విలువ మార్కెట్లో రూ. 20 లక్షల వరకు ఉంటుందని అంచనా, సంబంధిత నిషేధిత డ్రాగ్ ఎక్కడి నుంచి వచ్చిందని కోణంలో విచారిస్తునట్లు సమాచారం అయితే కల్లు డిపో నిర్వాహకుడు ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారో లేదో అప్పుడే నేతలు పైరవీలు మొదలు పెట్టినట్లు తెలిసింది. మాజీ ఎమ్మెల్యే తమ్ముడు ఎక్సైజ్ అధికారులకు ఫోన్ చేసి రా మెటీరియల్ లేకపోతె వదిలేయాలని సమాచారం. రాష్ట్రంలో కల్తీ కల్లు పై ప్రభుత్వం సీరియస్ గా ఉంది. హైదరాబాద్ లో కృత్రిమ రసాయనాల తో తయారు చేసిన మత్తు కల్లు చేవించి ఆరు గురు మృత్యు వాత పడగా 50 మందికి పైగా ఆసుపత్రి పాలయ్యరు. అయినప్పటికీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కల్తీ కల్లు తయారీ కుటీర పరిశ్రమను, దాటి పోయి చిన్న తరహా పరిశ్ర మగా కొనసాగుతుంది. కృత్రిమ మత్తు కల్లు తయారీకి వాడే అల్ప్రజోలం వాడకం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా లోనే అధికం రాష్ట్రంలో డెంజర్ డ్రాగ్ గా పేరొందిన అల్ప్రజోలం ప్రతి గ్రామంలో, ప్రతి మండలంలో, పట్టణం మొదలు కొని నగరంలో విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. కల్లు ముస్తేదారులు. వారికి ఎక్సైజ్. పోలీస్ అండదండలతో కుత్రిమ కల్లు తయారీ లక్షల లీటర్ల లో కొనసాగుతుంది. మత్తు కల్లు కు ప్రజలు బానిసలు అవుతున్నారు., ఇప్పటి కైన రాష్ట్ర ప్రభుత్వం కుత్రిమ మత్తు కల్లుపై కఠినంగా వ్యవహారిస్తుందో తూ తూ మంత్రంగా వ్యవహరి స్తుందో వేచి చూడాలి. ఇప్పటికైనా నాణ్యమైన కల్లు అందిస్తారని మందు ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ తోనే సామాజిక న్యాయం సాధ్యం

**-బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపట్ల హర్షం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్**

**సూర్య నిజాంసాగర్**



కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమని నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం ఆమోదిస్తూ తీసు కున్న నిర్ణయం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ రోజు బీసీలకు గౌరవం గుర్తింపు దక్కిన రోజు అన్నారు.సామాజిక న్యాయం దిశగా కాంగ్రెస్ పార్టీ వేసిన గొప్ప అడుగు అన్నారు. ఈ విజయం ప్రతి ఒక్కరిది అన్నారు.ఈ రిజర్వేషన్ల వల్ల రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు న్యాయం జరుగుతుంద న్నారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆదేశాల మేరకు శుక్రవారం నిజాంసాగర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకోవడం జరిగింద న్నారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రక నిర్ణయాన్ని స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న నిర్ణయాన్ని హర్షిస్తూ చేపట్టబడిన సంబరాలు అన్నారు.ఈ సంబరాల్లో బీసీ సంఘాలు, నాయకులు అనీస్, గాండ్ల రమేష్, రాము రాథోడ్, రాములు, బాబు, సమీర్ లతోపాటు, యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వికలాంగ విద్యార్థులకు ఫిజియోథెరపి పరీక్షలు

**సూర్య పిట్లం**



పిట్లం కేంద్రంలోని భవిత కేంద్రం లో శుక్రవారం వికలాంగ విద్యార్థు లకు ఫిజియోథెరపి క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఈఆర్పి కమల్ కిషోర్ మాట్లాడు తు ఫిజియోథెరపి క్యాంపులో భాగంగా ఇక్కడికి వచ్చిన వైద్యురాలు సారిక కేంద్రంలోని వికలాంగ చిన్నా రులకు పరీక్షలు నిర్వహించారని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు చిన్నా రులకు ఇంటి వద్ద చేసే వ్యాయామం గురించి ఆమె విద్యార్థుల తల్లిదం డ్రులకు వివరించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి దేవిసింగ్. ఉపాధ్యాయులు, వికలాంగ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కళా సంఘం మాజీ అధ్యక్షుడు సట్ట సత్యం వర్ధంతి

**సూర్య కమ్మర్ పల్లి**



కమ్మర్ పల్లి మండలంలోని హాసకొత్తూర్ గ్రామంలో ఈరోజు విజేత యువజన కళా సంఘం మాజీ అధ్య క్షుడు సట్ట సత్యం వర్ధంతి సందర్భంగా విజేత యువజన కల సంఘం సభ్యులు మాజి అధ్యక్షుడు సట్ట సత్యం ఫోటోకు పూల మాలలు వేసి నివాళులర్పిం చడం జరిగింది అతను అధ్యక్ష సమయంలో చేసిన సేవలను కార్యక్రమలను స్మరించుకున్నరు.ఈ కార్యక్ర మంలో విజేత యువజన కళా సంఘం అధ్యక్షు డు.బద్దం రవి,పెద్ది నవీన్, కట్ట రాజేష్,తెడ్డు రాజన్న, యాంపురం సాయి రెడ్డి,తోగేటి వినయ్, పడాల మల్లేష్,గోపిడి లింగారెడ్డి,డాక్టర్ శంకర్,మేడం రమేష్ పాల్గొన్నారు.

## రోడ్డును ధ్వంసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులో వ్యవసాయ పొలాలకు వెళ్లే దారిలో గ్రామానికి చెందిన ముదాం వెంకట రాములు అనే వ్యక్తి రోడ్డుకు అడ్డంగా జెసిబి తో తవ్వి రైతులకు తీవ్ర ఇబ్బందులుకు గురి చేస్తున్నాడని ఆరోపిస్తూ శుక్రవారం రైతులు ఎమ్మార్వో సునీతకు ఫిర్యాదు చేశారు.30 సంవత్సరాలుగా ఆ దారిలో ఎంతోమంది రైతులు తమ వ్యవసాయ పొలాల వద్దకు వెళుతున్నామని, ఇప్పుడు పంటల సమయంలో రోడ్డును తవ్వి పంట పొలాల దున్నడానికి ట్రాక్టర్లు కూడా పోకుండా చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, వెంటనే అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు దేవర గంగయ్య, కొందూరి లక్ష్మణ్ బాబు,పుర్ర బాల్ రెడ్డి, రామ్ రెడ్డి, కర్నాల శ్రీనివాస్, కర్నాల చంద్రం, కుమ్మరి మహేందర్, నాగరాజు రైతులు ఉన్నారు

## తపాలా సేవలపై ప్రజలకు అవగాహన

**సూర్య- బిక్కనూర్**




తపాలా సేవలను గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాలని, తపాలా శాఖ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్స్ సుజిత్ కుమార్ చెప్పారు.డాక్ కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని కాచాపూర్ గ్రామంలో ప్రజలకు తపాలా సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్ట్ ఆఫీస్ ల ద్వారా అందుతున్న సేవలను వివరించారు. పోస్ట్ ఆఫీస్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తపాలా పరివేక్షకుడు వెంకట్ రామ్ రెడ్డి, స్థానిక బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ స్వామి,పంచాయితీ కార్యదర్శి మౌనికమండల తపాలా సిబ్బంది సిద్ధిరాములు,రచనా, సుజాత, వెన్నెల, రాకేష్, అర్జున్, రోహన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామ రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని వినతి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యం లో ఎమ్మార్వో సునీతను మర్యాద పూర్వకంగా కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో సునీత మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిగారి రమేష్ రెడ్డి, మండల ఉపా ధ్యక్షుడు నాగర్తి నరేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి విలాస్ రెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు సందుగారి జైపాల్ రెడ్డి, మండల కార్యదర్శి బల్ల బాల్ లింగం, ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి ఏక్ నాథ్, సొసైటీ డైరెక్టర్ తక్కల్ల రాజేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా మహాకవి సిద్ధప్ప జయంతి వేడుకలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రానికి చెందిన ప్రముఖ కవి సిద్ధప్ప జయంతి ఉత్సవాలు ఘనంగా కొనసాగు తున్నాయి. ఉత్సవాలలో భాగంగా రెండో రోజు శుక్రవారం సిద్ధప్ప చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వరకవి సిద్ధప్ప ట్రస్ట్ సెక్రటరీ అనంతవరం గంగాధర్, నాగరాజు లు మాట్లాడుతూ వరకవి సిద్ధప్ప తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలలో తన రచనల ద్వారా సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను దూరం చేశాడని, అలాగే దేశ స్వాతంత్రం కోసం ఎన్నో రచనలు రచించి ప్రజలలో దేశ స్వాతంత్రం పై పోరాటంలో పాల్గొనేలా కృషి చేశాడు అన్నారు. ఈ జయంతి ఉత్సవాలు ఈనెల 13వ తేదీ వరకు కొనసాగుతాయని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు

## యువత జనాభావృద్ధి పర్యావసానలపై దృష్టి సారించాలి

**-మండల వైద్యాధికారి**

**సూర్య- బిక్కనూర్**



నేటి యువత జనాభా పెరుగుదల వల్ల ఏర్పడుతున్న పరిణామాలపై దృష్టి సారించాలని,సరైన కుటుంబాన్ని ఏర్పరచుకోవాలని మండల వైద్యాధికారి హేమీమా పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ జనాభాను నియంత్రించాలని, అలాగే జనాభాలో స్త్రీ, పురుష భేదం లేకుండా చూడాలన్నారు. ప్రస్తుత కాలంలో ఆడపిల్లల పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నారని, ఎలాంటి వివక్ష చూపించకుండా జనాభా నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, వైద్యులు దివ్య, ఫార్మసిస్ట్ స్వామి, ల్యాబ్ టెక్నీషియన్ వనశ్రీ, ఆరోగ్య సూపర్వైజర్లు రాజమణి, సువర్ణ ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ ను సాధించిన వియాన్ రేంజర్ల వార్ ను అభినందించిన బిజెపి నాయకులు...!

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలానికి చెందిన వియాన్ రేం జర్ల వార్ అనే రెండు ఏళ్ల బుడతడు ప్రపం చంలోనే వేగవంతంగా భారతదేశ రాష్ట్రాలు రాజధానుల పేరు చెప్పి వరల్డ్ బుక్ఆఫ్ రికార్డ్ ను సొంతం చేసుకున్నాడు ఈ రెండేళ్ల బుడత డు 41.69 సెకండ్లలో రాష్ట్ర రాజధానుల పేర్లు చెప్పి అతి చిన్న వయసు వాడు గా ఈ ఘనత సాధించాడు ఈ బుడతడికి సహకరిం చిన తల్లిదండ్రులు రెంజర్ల రవికుమార్ అమూల్య , ఈ బుల్లి బుడతడి తాత మాజీ ఎంపీపీ నక్క గంగాధర్ ను భారతీయ జనతా పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు, అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ ఇంత గొప్ప రికార్డ్ అనేటువంటిది మన ఎల్లారెడ్డి ప్రాంతం నుండి వెళ్లడం చాలా గర్వంగా ఉందని భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని రికార్డులు సాధించాలని చిన్నారి బాలుడిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ సర్పంచ్ దేవేందర్, రాష్ట్ర నాయ కులు బాలకిషన్, పట్టణ అధ్యక్షులు అగల్ దివిటీ రాజేష్, జనరల్ సెక్రెటరీ కుచులకంటి,శంకర్, అశోక్, శ్రీను, మాజీ జనరల్ సెక్రెటరీ నరేష్ పీకే, ఉపాధ్యక్షులు పందరి, కోశాధికారి గజానంద్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సూర్య- నవీపేట్**



నవీపేట్ సెక్షన్ పరిధిలో గల 13/11 కెవి విద్యుత్తు ఉపకేంద్రంలో మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్తు శాఖ అధికారి ఏడిఈ ప్రశాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కావున 13/11 కెవి నవీపేట్ పరిధిలో గల విద్యుత్తు వినియోగదా రులు సహకరించాల్సిందిగా కోరారు.

## బీసీ కాలనీలోని అంగన్వాడి కేంద్రానికి వార్డ్ కాంగ్రెస్ నాయకుడు పాషా ఫ్యాన్ వితరణ

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని బీసీ కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు పాషా ఒక సీలింగ్ ఫ్యాన్‌ను వితరణ చేశారు,గతంలో కూడా ఆయన చిన్నారులకు పలకలు, ఇతర అవసరమైన సామగ్రిని అందజేసి వారి విద్యా అవసరాలను తీర్చడంలో సహకరించారు. అంగన్వాడీ కేంద్రంలో ఫ్యాన్ లేకపోవడంతో చిన్నారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, ఈ సీలింగ్



ఫ్యాన్‌ను అందించారు.
ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ, చిన్నారులు సౌకర్యవంతంగా విద్యను అభ్యసించేలా చూడటం తమ బాధ్యత అని, ఈ చిన్న సహాయం ద్వారా వారికి ఇబ్బందులు తొలగాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఎమ్మెల్యే మదన్మోహన్ రావు స్ఫూర్తితో తాను సామాజిక సేవలో తన వంతు సహకారం అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొని, పాషా చొరవను అభినందించారు. గతంలో అందించిన పలకలు, సామగ్రి, మరియు ఇప్పుడు సీలింగ్ ఫ్యాన్ వితరణ ద్వారా చిన్నారులకు మెరుగైన వాతావరణం, విద్యా సౌకర్యాలు అందుతాయని అందరూ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఏర్గట్ల మండల ఎస్సై పడాల రాజేశ్వర్ కలిసిన మండల విలేకరులు

**సూర్య ఏర్గట్ల**



నిజాంబాద్ జిల్లా ఏర్గట్ల మండల కేంద్రంలోని నూతనంగా చార్జ్ తీసుకున్న ఎస్ఐ పడాల రాజేశ్వర్ ను శుక్రవారం రోజు మండలంలోని విలేకర్లు తమ పరిచయం చేసుకొని ఇస్తా గోస్ట్ గా మాట్లాడారు. అనంతరం ఎస్సై రాజేశ్వర్ మాట్లాడుతూ మండలంలోని లా అండ్ ఆర్డర్ కు సహకరించా లని అలాగే గంజాయి,మైనర్లు రోడ్డుపై వాహనాలు నడపవద్దని, కేజీవీల్ వేసిన ట్రాక్టర్లు నడపవద్దని వాటిపై కఠినమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు. అలాగే వినాయక విగ్రహాలు ప్రతిష్టించే ముందు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అలాగే నిమజ్జనం రోజున డీజేలకు అనుమతి లేదని చట్టాన్ని అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర మీసేవ కార్యవర్గంలో కామారెడ్డి వాసి

**- కోశాధికారిగా చిలుక సత్యనారాయణ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి మీసేవ ఆపరేటర్ల నూతన కార్యవర్గం బుధవారం హైదరాబాద్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని మీసేవ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కే ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఇట్టి



కార్యక్రమం లో కె. ప్రసాద్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమం లో కామారెడ్డి పట్టణానికి చెందిన చిలుక సత్యనారాయణ ని రాష్ట్ర కోశాధికారి గా నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. సత్యం మాట్లాడుతూ మీ సేవల సమస్యల మీద ప్రభుత్వం తో చర్చిస్తాం అని మీ సేవ సెంటర్ లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పాటుపడతామని ఆయన అన్నారు. ఈ అసోసియేషన్ యొక్క లక్ష్యం అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మీ సేవ వారికి మరిన్ని సేవలు అందించే విదంగా ఆదేశాలు జారీ చేయాలని మీ సేవ నిర్వాహకులకు కమిషన్ పెంచి వారిని ఆదుకోవాలని తెలియజేసారు. ఇట్టి కార్యక్రమం లో అధ్యక్షులు దయసాగర్, కార్యదర్శి మొయిన్, ఉపాధ్యక్షులు కాదర్ పాషా, పెద్ద ఎత్తున మీ సేవ నిర్వాహకులు ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సూర్య- నవీపేట్**

మండల కేంద్రంలో గల నవీపేట్ కు చెందిన వసీమా బేగం 20 వేలు తడగాం కు చెందిన మెట్టు రవి 60 వేలు దర్యాపూర్ కు చెందిన మెగావత్ తార్య నాయక్ కు 40 వేలు మాజీ మంత్రివర్యులు స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మొత్తం ముగ్గురికి కలిపి ఒక లక్ష 20 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు భగవాన్ మాట్లాడుతూ.. వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స చేయించుకున్న బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశామని. ఈ చెక్కులు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి, ముఖ్యంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి చికిత్స ఖర్చులకోసం ఉపయోగపడ తాయని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు మంజూరుకు కృషిచేసిన మాజీ మంత్రివర్యులు స్థానిక శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డికి బాధితుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మోస్రా సాయిరెడ్డి, గోపాల్, గంగాధర్, సాయన్న, వసంత్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా




జరిగినవి...వీటిలో భాగంగా ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు...అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.చంద్రశేఖర్ , ఎం.హెచ్.ఎం.ప్రోగ్రాం ఆఫీసర్ డా.రాధిక , వైద్యాధికారి డా.సాయి ఈశ్వరి , వైద్య సిబ్బంది పాల్గొన్నారు... డా.చంద్రశేఖర్ ,డి.ఎం.హెచ్.ఓ. మాట్లాడుతూ గర్భ ధారణ సమయ నిర్ణయం , సురక్షిత ప్రసవం గురించి చేపట్టవలసిన చర్యలు వివరించారు... కుటుంబ నియంత్రణ శాశ్వత పద్ధతులు , తాత్కాలిక పద్ధతుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.. కార్యక్రమంలో డి.ఎం.హెచ్.ఓ. డా.చంద్రశేఖర్, ప్రోగ్రాం ఆఫీసర్ డా.అనురాధ ,వైద్యాధికారి డా.సాయి ఈశ్వరి తో పాటు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది నయీమ్ ఖాన్ , సురేష్, నాగభూషణం , మోనిక ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి ఆర్డీవో ను సన్మానించిన సిఎస్ఐ క్రిస్టియన్ సోదరులు

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి అర్ డి ఓ గా బాధ్యతలు స్వీకరించిన పార్థసింహారెడ్డిని శుక్రవారం సీఎస్ఐ క్రిస్టియన్ మైనార్టీ సోదరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు



శుభాకాంక్షలు తెలియచేశారు ఈ సందర్భంగా ఎల్లారెడ్డి పాస్టర్ ఇంచార్జ్ ఎర్రోళ్ ప్రభాకర్ మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం మన్నే ప్రభాకర్ రావు రిటైర్మెంట్ కావడం ఇన్చార్జి ఆర్డీవో కిరణ్మయ నియమించబడ్డారు ఇప్పుడు రెగ్యులర్ ఆర్డీవో గా పార్థసింహారెడ్డి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు రైతులకు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు త్వరగా పరిష్కరింపబడతాయని తెలిపారు ఈ సందర్భంగా సి ఎస్ ఐ ఎల్లారెడ్డి పాస్ రేట్ సెక్రటరీగా కళ్యాణి జాకోబ్ ట్రెజరర్ గా జయ విజయ్ కుమార్ స్టువర్టుగా జె స్వామి దాస్ ప్రాపర్టీ సెక్రటరీగా గండి మాసం పేట్ దేవదాస్ , జే రాజశేఖర్ సంఘ సభ్యులు తిమ్మాపూర్ రత్నం జంగంపేట క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## మాగిలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**సూర్య నిజాంసాగర్**

మండలంలోని మాగి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను డ్వాక్రా సంఘాల మహిళలు శు



క్రవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సంబరాల్లో భాగంగా కళాజాత బృందం సభ్యులు గ్రామంలోని గ్రామపంచాయతీ సమీపంలో గల ఆలయం వద్ద కళా జాత ప్రదర్శన నిర్వహించారు కళాజాత బృందం సభ్యులు తమ పాటలతో సంబరాల ప్రాముఖ్యతను వివరించారు. డ్వాక్రా సంఘాల మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు, లాభాల గురించి కళాజాత బృందం వారు పాటల రూపంలో మహిళలకు అర్థమయ్యే రీతిలో వివరించారు.ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల గ్రామ సంఘం అధ్యక్షురాలు సిహెచ్ గంగమణి, ఐకెపి సిసి, బి.సాయిలు, విఓఏ జి. సరిత, లతోపాటు గ్రామంలోని డ్వాక్రా సంఘాల మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బ్రతుకు దెరువు కోసం వెళ్లిన యువకుడు దుబాయిలో మృతి

**- మృత్యువు రూపంలో గల్ఫ్ దేశానికి స్వాగతం..**
**- విషాదంలో కుటుంబ సభ్యులు**
**- మృతి దేహాన్ని ఇండియాకు రప్పించాలని ప్రభుత్వానికి వేడుకలు**

**సూర్య ఇందల్వాయి**


ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన నీరడి భోజన్న (45) బతుకుదెరువు కోసమని గల్ఫ్ దేశానికి బాట పట్టాడు కానీ మృత్యువు అతనికి అనారోగ్యంతో మృతి రూపంలో కాటేసింది, దీంతో మృత్యువాత విన్న కుటుంబ సభ్యులు రోదనలతో విలపిస్తున్నారు. దీంతో మృత్యు విషయం తెలుసు



కున్న కుటుంబ సభ్యులు విషాదంతో రోదనలతో అందరినీ కలిచి వేస్తున్నాయి. మృతునికి భార్య పిల్లలు కలరు.తల్లి రోదిస్తూ మృతి చెందిన కొడుకు శవాన్ని తొందరగా ఇండియాకు రప్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి చొరవ చూపి శవాన్ని తొందరగా ఇండియాకు రప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆలపిస్తూ కోరారు. మృతుడు ఆర్థిక పరిస్థితుల వల్లనే దుబాయ్ బాట పట్టాల్సి వచ్చిందని రోదిస్తూ భార్య తెలిపారు.ప్రభుత్వం స్పందించి తమ కుటుంబానికి న్యాయం చేసే విధంగా సహకరించాలని అన్నారు.ఇందల్వాయి మాజీ సర్పంచ్ తన సొంత డబ్బులను ఐదు వేల రూపాయలు అందించి ఆ కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## నూతన ఆర్డీవోను సన్మానించిన రేషన్ డీలర్లు...!

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి డివిజన్ లో గురువారం సాయంత్రం నూతన బాధ్యతలు స్వీకరించిన పార్థసింహ రెడ్డి ని ఎల్లారెడ్డి, తో పాటు జిల్లాకు చెందిన రేషన్ డీలర్ల అధ్యక్ష కార్యదర్శులు సెక్రటరీలు మండలాల రేషన్ డీలర్లు శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ పార్థ సింహారెడ్డి నీ శాలువ తో ఘనంగా సన్మానించి పూల బోకెను అందజేశారు ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు విట్టల్ గౌడ్ ,చంద్రయ్య, నహీం, కిషన్, వెంకా గౌడ్, నర్సింలు, మామిడి శ్రీనివాస్ ,ప్యాలాల శ్రీనివాస్, శివ కుమార్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## అడవి లింగాల గ్రామంలో సమగ్ర వ్యాధి నిర్ధారణ శిబిరం

**సూర్య ఎల్లారెడ్డి**




ఎల్లారెడ్డి మండలం లోని అడవి లింగాల గ్రామంలో శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో సమగ్ర వ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహించారు. గ్రామపంచాయతీ వద్ద శిబిరం ఏర్పాటు చేసి వ్యాధి నిర్ధారణ కొరకు హెచ్ఐవి, సిఫిలిస్, బిపి, షుగర్, హెపటైటిస్, టి బి తో పాటు వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొబైల్ ఐ సి టి సి కౌన్సిలర్ అనిల్, ఎల్ టి శృతి, డాటా ఎంట్రీ ఆపరేటర్ నవీన్, లింక్ వర్కర్ హరిప్రియ, ఏఎన్ఎం, ఆశా వర్కర్ లు గ్రామస్తులు పాల్గొన్నారు

## దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్.. రిమాండ్ కు తరలింపు

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రానికి చెందిన చెట్లపల్లి సాగర్ అనే వ్యక్తి దొంగతనాలు చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలో అనుమానాస్పదంగా కనిపించడంతో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా,



ఇటీవల మండల కేంద్రంలో చేసిన దొంగతనాన్ని ఒప్పుకో వడంతో అతనిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై ఆంజనే యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

## -ఎంపీడీవో నరేష్

**సూర్య, లింగంపేట్**

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీడీవో నరేష్ అన్నారు.ఆయన శుక్రవారం లింగంపేట్ ఎస్సై దీపక్ కుమార్, ఫారెస్ట్ అధికారులతో కలిసి వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా లింగంపేట్ మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాల ఆవరణలో ఉన్న ప్లాంటేషన్ లో లింగంపల్లి ఖుర్దు గ్రామంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు భాగస్వాములై తమ తమ గ్రామాలలో,వివిధ కార్యాలయాల్లో,పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రాల్లో,మొక్కలు నాటాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో శ్రావణ్ కుమార్,జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు వహీద్ సిద్ధికి,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు భాస్కర్,వినోద్,ఈసీ ముస్త్యాల పెద్ది రాజు ,గ్రామస్తులు బాలరాజు గౌడ్,వెంకట్ గౌడ్, ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు లక్ష్మీనారాయణ, ఫారెస్ట్ బేస్ క్యాంప్ సిబ్బంది సైదులు,పంచాయతీ సిబ్బంది,బట్టు సాయిలు,కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూతన్ ఎస్సైని సన్మానించిన బిజెపి పార్టీ నాయకులు

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ పోలీస్ స్టేషన్‌లలో బాధ్యతలు చేపట్టిన నూతన ఎస్సై దీపక్ కుమార్ ను శుక్రవారం లింగంపేట్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో మండల బిజెపి పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడేందుకు రాజకీయ ఒత్తిడి లేకుండా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దత్తు రాములు, జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్ల రామచంద్రం,బిజెపి నాయకులు ఆంధ్యాల ఉదయ్,రజినీకాంత్,ఆకుల విష్ణువర్ధన్,దురిశెట్టి రవి,చేపూరి పోశెట్టి,వడ్ల ఎల్లేషం,మేదరి ప్రసాద్,తిరుమల నరేష్,బొల్లు గణేష్,ముకుంద రెడ్డి,అనిల్ కుమార్,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ

**సూర్య, లింగంపేట్**




లింగంపేట్ మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో,వివిధ గ్రామాల్లో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వ హించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి రాంబాయి మాట్లాడుతూ అధిక జనాభా వల్ల జరిగే నష్టాలు గురించి వివరించడం జరిగిందన్నారు.మాలో తాండ పరిసరాలు పరిశుభ్రత గురించి తాండవ వాసులకు అవగాహన కల్పిస్తూ,మురికి కాలువలలో లార్వా నిర్మూలన కొరకు తేమోఫాస్ స్ప్రే,ఇండ్లలో పైరి త్రిమ్ స్ప్రే వేయడం జరిగిందన్నారు.తాండ వాసులకు డెంగ్యూ గురించి అవగాహన కల్పించమన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సిహెచ్ఓ రమేష్,ప్రదీప్,సుభాష్, లావణ్య,రజిని, భాగ్య,నౌషిన్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత వ్యసనాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దు

### ఎల్లారెడ్డి వలయఅధికారిగా బాధ్యతలు చేపట్టిన రాజిరెడ్డి

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి వలయాధికారిగా రాజిరెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఎల్లారెడ్డి లో పనిచేసిన. సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ హైదరాబాద్ ఐజిపి కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వలయాధికారిగా రాజిరెడ్డి బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణలో ప్రజలు సహకరించాలని గంజాయి డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపుతామన్నారు. ఎవరైనా యువకులు గంజాయి వ్యసనంతో జీవితం నాశనాలు చేసుకుంటే అలాంటి వారి సమాచారం అందించాలని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని పేర్కొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### -ఎంపీఓ మలహరి

**సూర్య, లింగంపేట్**



సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామసులకు లింగంపేట్ ఎంపీఓ మలహరి సూచించారు.ఆయన శుక్రవారం లింగంపేట్ మండలంలోని ఎక్కపల్లి,సజ్జన్పల్లి, పరుమల్ల,గ్రామాలను సందర్శించి పారిశుద్ధ పనులు, పంచాయతీ కార్యాలయం,అంగన్వాడి కేంద్రాన్ని, పర్యవేక్షించారు.పంచాయతీ రికార్డులు పరిశీలించి పారిశుద్ధంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు తెలిపారు.వాటర్ ట్యాంకులో వాటర్ క్లోరినేషన్ చేయాలని వారికి సూచించారు.అనంతరం వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు.వీరి వెంట పంచాయతీ కార్యదర్శులు ప్రశాంత్,దివ్య, శ్వేత పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాదు లిఅర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు సీఎం సహాయ నిధి ద్వారా 96 మందికి 28,87,500 రూపాల విలువ గల చెక్కులు అందించడం జరిగిందన్నారు.. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి, అత్యవసర ఆరోగ్య అవసరాలకు సీఎం సహాయ నిధి పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా లభిస్తుందని అన్నారు. తన నియోజకవర్గంలో ఎవరైనా ఆర్థికంగా ఇబ్బంది పడుతూ వైద్యం పొందలేని పరిస్థితిలో ఉంటే, వారికి ఈ పథకం ద్వారా ఆదుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నాట్లు తెలిపారు.ఇప్పటి వరకు అనేకమందికి సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయించామని, అర్హులైన ప్రతిఒక్కరికీ సహాయం అందేలా ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అప్లై చేసుకున్న ప్రతి లబ్ధిదారుని దరఖాస్తులను సెక్రటరేట్ కి పంపించడం జరుగుతుందని అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అప్లై చేసుకున్న మొత్తంలో 15%, 20% మాత్రమే చెల్లిస్తుందని లక్షల్లో ఖర్చు ఉంటే 15వేలు, 20వేలు ఇస్తే సామాన్యులకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందని అన్నారు. బాధితులు అప్లై చేసుకున్న మొత్తంలో 50% ప్రభుత్వం చెల్లించేల చర్యలు తీసుకోవలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకానికి మంగళం పాడిందని అన్నారు మహిళకు 2500,తులం బంగారం, ఎలక్ట్రికల్ స్కూటీలు ఎక్కడ అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు,మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిచ్కుంద పోలీస్ స్టేషన్ పరిధిలో శిశువు ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్!

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



శుక్రవారం రోజునఉదయం 11:00 గంటలకు బిచ్కుంద పోలీస్ స్టేషన్ కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ యాదగిరి బీసీ విధులలో ఉన్నపుడు, పెద్ద దేవడ గ్రామ శివారులోని బిచ్కుంద-బాన్సువాడ రోడ్డు బ్రిడ్జి వద్ద రోడ్డు పక్కన ఒక నవజాత శిశువు (ఆడపిల్ల) ని గుర్తు తెలియని వ్యక్తులు వదిలేసినారు అది గమనించారు. తక్షణమే ఈ ఘటనను గుర్తించిన కానిస్టేబుల్ యాదగిరి , శిశువు ప్రాణాలను కాపాడాలనే ఉద్దేశంతో పుల్కల్ కి వెంటనే తరలించి మరల అక్కడినుండి మెరుగైన చికిత్స కోసం బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అట్టి నవజాత శిశువు ప్రాణాలను కాపాడినారు.జిల్లా SP రాజేష్ చంద్ర



బిచ్కుంద పోలీస్ స్టేషన్ కి చెందిన పోలీస్ కానిస్టేబుల్ యాదగిరిని తక్షణ స్పందన మరియు విలువైన ప్రాణాలను కాపాడినందులకు ఆయనకు ప్రత్యేకముగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు.

## నూతన ఎస్సైను సన్మానించిన మండల కోఆర్డినేటర్ సభ్యులు.

**సూర్య, నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డిపేట్ మండల నూతన ఎస్సైగా భార్గవ్ గౌడ్ ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బుధవారం నాగిరెడ్డిపేట్ మండల కోఆర్డినేటర్ సభ్యులు నరసింహారెడ్డి,ఎస్సై భార్గవ్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శాంతి భద్రత పరిరక్షణకు కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ కోఆప్షన్ సభ్యులు షాహిద్ పాషా, నాగిరెడ్డిపేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వేల్పూర్ బీసీ హాస్టల్ పరిశీలన

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డాక్టర్ వీణ వేల్పూర్ బీసీ హాస్టల్‌ను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజనం పై నాణ్యమైన పద్ధతులను పాటించాలని సూచించారు. హాస్టల్లోని వంటగదిని క్షుణ్ణంగా పరిశీలించి వార్డెన్ కు సూచనలు ఇచ్చారు. వంటకు వాడవలసిన సరుకులను ఆమె క్షుణ్ణంగా పరిశీలించి సరుకులు పాడైపోయినవి వాడకూడదని తెలియజేశారు. అలాగే విద్యార్థులకు కావలసిన వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు. పరిసరాల పరిశుభ్రతను పాటించి విద్యార్థులకు అసౌకర్యం లేకుండా ఏర్పాటు చేయాలని వార్డెన్ కు తెలియజేశారు. ప్రభుత్వం 15 రోజులకు ఒకసారి హాస్టల్ లను సందర్శించి నివేదిక సమర్పించాలని తెలియపరచడంతో ప్రతి హాస్టల్లో సందర్శించి విద్యార్థులు కావలసిన వసతులపై పై అధికారులకు నివేదిక సమర్పిస్తామన్నారు. విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించి చేతులు శుభ్రంగా కడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎస్తేర్, ఏఎన్ఎం, డాక్టర్ వేణు, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ కార్యవర్గ సమావేశం

**సూర్య వేల్పూర్**



ఈరోజు వేల్పూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కార్యవర్గ కమిటీతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈనెల 18వ తారీఖున పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక ఉందని తెలియజేశారు .కాబట్టి వృద్ధులను వితంతువులను వికలాంగులను ఏకం చేస్తూ ప్రభుత్వం వారి యొక్క పింఛన్ ను పెంచాలని డిమాండ్ చేస్తూ వేల్పూర్ మండలంలోని బిజెపి,బిఆర్ఎస్ మరియు మీద వామపక్షాలు మరియు మిత్రపక్షాల పార్టీల ముఖ్య నాయకులు మద్దతును కూడా కట్టుకొని అధ్యక్షులు , ప్రధాన కార్యదర్శులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి వారిని మందకృష్ణ మాదిగ గారి ఆధ్వర్యంలో జరిగే భారీ బహిరంగ సభకు వచ్చేలా కోరుతూ మండల కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించామన్నారు. .ఈ కార్యక్రమంలో వేల్పూర్ మండల అధ్యక్షుడు శివరాజ్ మాదిగ మరియు ప్రధాన కార్యదర్శి బక్కోళ్లప్రశాంత్, మాదిగ మరియు మండల కార్యదర్శి సుమన్ ,మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బాలకిషన్ ,మాదిగ పాల్గొన్నారు.

## బీసీలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**సూర్య బీబీపేట్**



శుక్రవారం నాడు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని, రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తూ బీబీపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుతారి రమేశ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు షబ్బీర్ అలీ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి,టపకాయలు కాల్చారు.ఈ సందర్భంగా సూతరి రమేశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా, బీసీ,అణగారిన వర్గాలకు అండగా ఉంటుందనిఈ నిర్ణయంతో మరోమారు రుజువైందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెసేతర పార్టీలని, అగ్రవర్ణ వర్గాల వారికే పెద్ద పీట వేస్తే, కాంగ్రెస్ పార్టీ మాత్రం అనుక్షణం పేదల పక్షాన నిలబడి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భూమా గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట రమేశ్,సీనియర్ నాయకులు చందుపట్ల శ్రీహరి, తోట నర్సింలు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాస్త్ర సాంకేతిక నూతన పద్ధతుల ద్వారా కేసుల పరిష్కారానికి కృషి చేయాలి పోలీస్ కమిషనర్ వెల్లడి

## - పోలీస్ స్టేషన్ రైటర్స్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించిన పోలీసు కమిషనర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రస్తుత కాలానికి అనుగుణంగా వస్తున్న నూతన పద్ధతులను ఉపయోగిస్తూ పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్నటువంటి నేరాల నియంత్రణకు మరియు కేసులలో కొత్తదనం తీసుకువచ్చి కేసుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఈ సందర్భంగా తెలియజేశారు. నిజామాబాదు పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాలులో నిర్వహిస్తున్నటువంటి పోలీస్ స్టేషన్ రైటర్స్ శిక్షణలో భాగముగా నేడు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో గల కేసుల యొక్క పరిశోధనలో నాణ్యతను పెంచి ఎఫ్.ఐ.ఆర్ నుండి చార్జ్ షీట్ రిపోర్టు వరకు ఉండవలసిన మెలకువలు గురించి అనగా ఎఫ్.ఐ.ఆర్ , పంచనామా , నేరస్తుల ఒప్పుకోలు పంచనామ స్టేట్మెంట్ రికార్డు చేయు విధానము మరియు గోప్యత పాటించాలని అటువంటి విషయాలను క్షుణ్ణంగా వివరించడం జరిగింది. నూతన చట్టాలపై అవగాహన కల్పించి జరిగిన టువంటి నేరానికి మరియు నేర స్థలానికి జత చేయడం విషయాలను నూతన టెక్నాలజీని వాడుకునే విషయంలో ఏ ఏ పద్ధతులని వాడవలెను తెలియజేశారు పాత కేసుల యొక్క విచారణలో ఉన్నటువంటి విషయాలు తెలియపరచి చార్జ్ షీట్ రిపోర్టు కోర్టులలో సమర్పించె వరకు ఫారెన్సిక్ సైన్స్ ను వాడుకునే విధివిధానాలను మరియు కోర్టులో వేసే చార్జ్ షీట్ తయారుచేసి విధివిధానాలను కూడా తెలియజేయడం జరిగింది. ఇట్టి శిక్షణను మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తదుపరి స్టేషన్ రైట్స్ సంబంధిత పోలీస్ స్టేషన్లో వెళ్లిన తర్వాత తమ సిబ్బందికి మరియు సంబంధిత అధికారికి ఇట్టి శిక్షణ కాలంలో నేర్చుకుంది సవివరంగా వివరించి తెలియజేయాలి అని తెలియజేశారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కేసులలో పరిపక్వతను సాధించాలని హితువు పలికారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అదనపు డీసీపీ ( అడ్మిన్ ) బస్వా రెడ్డి, ట్రైనింగ్ సి టి సి ఎ సి పి మస్తాన్ అలీ, ఐటి కోర్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగేంది.

### చీకట్లో మగ్గుతున్న 7 వార్డ్ లో విధి దీపాలకు మరమ్మత్తులు

## చేపించిన సొసైటీ వైస్ చైర్మన్ మత్త మాల ప్రశాంత్ గౌడ్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని 7వ వార్డులో వీధి దీపాలు లేక కాలనీ వాసులు, చీకట్లో మగ్గుతూ, మహిళలు వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని స్థానికులు, కాంగ్రెస్ నాయకులు పీఏసీఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ్ గారికి సమస్యను వివరించడంతో, ఎమ్మెల్యే వెంటనే మున్సిపల్ కమిషనర్ మహేష్ను ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ అధికారులు కాలనీలోని విద్యుత్ స్తంభాలను పరిశీలించి, దెబ్బతిన్న విద్యుత్ దీపాలను రిపేరు చేసి, కొత్త దీపాలను అమర్చారు. దీంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్, సతీష్తో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై విస్తృత అవగాహన

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



మహిళా సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల గురించి మహిళా సంఘాల సభ్యులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు డీఆర్డీఓ సాయగౌడ్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్.పద్మశ్రీ నేతృత్వంలో తెలంగాణా సంస్కృతిక సారథి కళా బృందాలు మహిళా సాధికారత కార్యక్రమాల గురించి తమ ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పిస్తున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎం.జీ ఫంక్షన్ హాల్ లో ఒక బృందం, దొంకేశ్వర్ మండలంలోని సత్తె గంగవ్వ ఫంక్షన్ హాల్ లో కళాజాత ప్రదర్శనలు నిర్వహించారు. వడ్డీ లేని రుణాలు, మహిళా సాధికారత, ఉచిత బస్సు ప్రయాణం, ఆరు గ్యారంటీల అమలు, మహిళా శక్తి కాంటీన్ లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, సోలార్ పవర్ యూనిట్లు తదితర వాటిపై అవగాహన కల్పించారు.

## రోడ్డును ధ్వంసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్ర శివారులో వ్యవసా య పొలాలకు వెళ్లే దారిలో గ్రామా నికి చెందిన ముదాం వెంకట రాములు అనే వ్యక్తి రోడ్డుకు అడ్డం గా జెసిబి తో తవ్వి రైతులకు తీవ్ర ఇబ్బందులుకు గురి చేస్తున్నాడని ఆరోపిస్తూ శుక్రవారం రైతులు ఎమ్మార్వో సునీతకు ఫిర్యాదు చేశారు. 30 సంవత్సరాలుగా ఆ దారిలో ఎంతోమంది రైతులు తమ వ్యవసాయ పొలాల వద్దకు వెళుతున్నామని, ఇప్పుడు పంటల సమయంలో రోడ్డును తవ్వి పంట పొలాల దున్నడానికి ట్రాక్టర్లు కూడా పోకుండా చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, వెంటనే అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు దేవర గంగయ్య, కొండూరి లక్ష్మణ్ బాబు,పుర్ర బాల్ రెడ్డి, రామ్ రెడ్డి, కర్నాల శ్రీనివాస్, కర్నాల చంద్రం, కుమ్మరి మహేందర్, నాగరాజు రైతులు ఉన్నారు

## పిఆర్టియు సభ్యత నమోదు

**సూర్య- నవీపేట్:**



టిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం మండలంలో గల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల బినోల తో పాటు జన్నేపల్లి, సిరన్ పల్లి, లింగాపూర్, నిజాంపూర్, నాళేశ్వర్ గ్రామాలలో గల ప్రభుత్వ పాఠశాలలలో పిఆర్టియ మండల అధ్యక్షులు పెద్దోళ్ళ భూమయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పిఆర్టియు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు ప్రధాన కార్యదర్శి శివకుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, దేవారెడ్డి, బోగ లక్ష్మణ్, సతీష్ వ్యాస్, రమేష్, రాకేష్ రెడ్డి బినోల పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## చిన్న కుటుంబంతో చింతలుండవు

**సూర్య పిట్లం**



పిట్లం మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది విద్యార్థులతో కుటుంబ నియంత్రణపై శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. మండల కేందలోని బాలుర ఉన్నత పాఠశాల నుంచి మొదలైన ర్యాలీ ప్రధాన వీధుల మీదుగా కొనసా గింది. ఈ సందర్భంగా ఎంపిడివో రఘు మాట్లాడుతూ ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. చిన్న కుటుంబ ంతో చింతలేకుండా బతకవచ్చన్నారు. అధిక సంతానంతో అనర్థాలు తప్పవ న్నారు. పేదరికం, నిరక్షరాస్యత దేశంలో జనాభా పెరుగుదలకు ప్రధాన కారణంగా మారాయని,సంపూర్ణ అక్షరాస్యత సాధించడం ద్వారా జనాభా పెరుగుదలకు అడ్డుకట్ట వేయవచ్చన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది. ఆయా శాఖల అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తపాలా సేవలపై ప్రజలకు అవగాహన

**సూర్య- బిక్కనూర్**

తపాలా సేవలను గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాలని, తపాలా శాఖ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్స్ సుజిత్ కుమార్ చెప్పారు. డాక్ కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని కాచా పూర్ గ్రామంలో ప్రజలకు తపాలా సేవలపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా పోస్ట్ ఆఫీస్ ల ద్వారా అందుతున్న సేవలను వివ రించారు. పోస్ట్ ఆఫీస్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తపాలా పరివేక్షకుడు వెంకట్ రామ్ రెడ్డి, స్థానిక బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ స్వామి,పంచాయితీ కార్యదర్శి మౌనికమండల తపాలా సిబ్బంది సిద్ధిరాములు,రచనా, సుజాత, వెన్నెల, రాకేష్, అర్జున్, రోహన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజాసేవ కోసం సిండికేట్ యూత్ క్లబ్ ఆవిర్భావం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవడానికి సిండికేట్ యూత్ క్లబ్ ఏర్పాటు చేసినట్లు, అధ్యక్షుడు కాశిగళ్ళ రాజు చెప్పారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని చదువుకున్న యువకులతో కలిసి సిండికేట్ యూత్ క్లబ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామస్తులకు ఏ సమస్యలు ఉన్న ముందుండి సేవాభావంతో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి భరత్ రాజ్,ఆర్గనైజర్ విలియం సభ్యులున్నారు.

## సాంప్రదాయ పండుగలను విద్యార్థులకు తెలియజేయాలి

**సూర్య- బిక్కనూర్**

తెలంగాణ రాష్ట్ర సంప్రదాయ పండుగలను,ఆచారాలను విద్యార్థిని విద్యార్థులకు తెలి యజేయాలని, మండల కేంద్రంలోని సిద్ధార్థ విద్యాలయ కరెస్పాండంట్ బండి సుధాకర్ చెప్పారు. శుక్రవారం ఆషాడ మాస బోనాల ఉత్సవాలలో భాగంగా పాఠశాలలో బోనాల ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు అమ్మ వారి వేషధారణ, పోతరాజుల వేషధారణతో బోనాలను డప్పు చప్పుళ్లతో, పట్టణ పుర వీధుల గుండా మల్లన్న ఆలయ ఆవరణలో ఉన్న మహంకాళి అమ్మ అమ్మవారికి బోనాలను సమర్పించారు. సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో ప్రజలందరూ సుభీక్షంగా ఉండాలని విద్యార్థులు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల వేషధారణ పట్టణవాసులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లింగాల శ్రీకాంత్ గౌడ్, ఉపాధ్యాయులు లింగాల మోహన్ గౌడ్, బుచ్చగారి రవి, ముందాం బాబు,కల్పన,వాసంతి,శైలజ, స్వర్ణలత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

## పేరుకే పాత తాలుక కేంద్రం దోమకొండ

### -హైదరాబాద్ కు బస్ సౌకర్యం కోసం కృషి చేయాలని కోరుతున్న మండల ప్రజలు,వ్యాపార వేత్తలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రం బస్టాండ్ నుంచి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కు బస్సు సౌకర్యం లేక మండల ప్రజలు అవస్థలు పడుతున్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు మేడ్చల్ డిపో నుంచి దోమకొండ , బీబీపేట్ నుంచి హైదరాబాద్ వరకు బస్సు సౌకర్యం ఉండేదని, ఎందుకు బంద్ అయిందో అయోమయ స్థితి లో ప్రజలున్నారు. ప్రభుత్వాలు మారినా ప్రజలకు రవాణా సౌకర్యాలు కల్పించకపోవడంతో మండల ప్రజలు నాయకులు స్వార్థ ప్రయోజనాలకే పరిమితమయ్యారని ఆరోపిస్తున్నారు. గతంలో వేములవాడ కు సిరిసిల్ల డిపో నుంచి బస్ సౌకర్యం ఉండడం వల్ల ప్రజలకు మంచి సౌకర్యం ఉండేది. అన్ని స్వార్థ పార్టీల రాజకీయ నాయకత్వ లోపం వల్ల బస్ సౌకర్యం లేకుండా పోయిందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మండల రాజకీయ నాయకులు ఆలోచించి దోమకొండ నుంచి హైదరాబాద్ కు బస్ సౌకర్యం కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## లబ్ధిదారులకు మంజూరైన ఇండ్ల పత్రాల అందజేత

**సూర్య రెంజల్**

కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టుకునే, లబ్ధిదా రులకు పట్టాలను పంపిణీ చేసినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మొబిన్ ఖాన్ తెలిపారు. మం డలంలోని నీలాలోని లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసినటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పట్టాలను అందజేశారు. నిరుపే దల సొంతింటి కళా నిర్మాణం ఇందిరమ్మ ఇండ్లతో సాధ్యమవు తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని నమ్మకంతో ప్రజలు ప్రభుత్వాన్ని గెలిపించారన్నారు. గత ఉమ్మడి రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వ ఆయా ంలోనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టుకునేందుకు నిధులు మంజూరు చేసిందని నిరుపేదలైన టువంటి లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గంగా కృష్ణ, మాజీ సర్పం చులు జావిద్, గయా సోద్దీన్, గ్రామ అధ్యక్షులు సాయిలు, గంగా కిషన్, అలీమ్, లబ్ధిదారులు, మహిళలు ఉన్నారు.

## రాజంపేట కానిస్టేబుల్ కు కాంస్య పతకం

**సూర్య రాజంపేట**

కరీంనగర్లో జూలై 7, 8 తేదీల్లో జరిగిన 2వ జోనల్ పోలీస్ డ్యూటీ మీట్లో రాజంపేట పోలీస్ స్టేషన్కు చెందిన కానిస్టేబుల్ చిరంజీవి కాంస్య పతకం సాధించారు. చిరంజీవి 'కం ప్యూటర్ అవగాహన' విభాగంలో తన నైపుణ్యాన్ని ప్రదర్శించి ఈ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ మేరకు SP రాజేశ్ చంద్ర శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన్ను అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ఇదే స్ఫూర్తితో రాణించాలని ఆకాంక్షించారు